4. నీడ ఖరీదు

Name:-

Class :- V
Subject :- తెలుగు

అ) పేరా చదువండి. పేరా ఆధారంగా కింది వాక్యాలలో తప్పు, ఒప్పులను గుర్తించండి.

మామిడి చెట్టుకు దగ్గరగా పెద్ద ఇల్లు ఉన్నది. ఆ ఇల్లు పిసినారి పాపయ్యది. పిల్లికి బిచ్చం పెట్టని పాపయ్య ఎవళ్ళనూ దగ్గరకు రానియ్యడు. ఎప్పుడూ రుసరుసలాడుకుంటూ, ముఖం చిట్లించుకుంటూ ఉంటాడు. ఈ విషయం అక్కడ ఆడుకునే పిల్లలకు కూడా తెలుసు. అందుకే పిసినారి పాపయ్య కంట పడకుండా ఆడుకుంటూనే ఉంటారు. ఆరోజు పిల్లల లొల్లి విన్నాడో లేదో "ఎవడ్రా అది, నా చెట్టుకిందే ఆడుతారా? ఎంత ధైర్యం మీకు? మీ పని చెప్తా" అని అరుస్తూ పిల్లల్ని పట్టుకోవటానికి ఉరికాడు. పిల్లలు దొరికితేనా! ఈయన మాట వినిపించిందో లేదో పిల్లలంతా కాలికి బుద్ధి చెప్పారు.

1. వేప చెట్టుకు దగ్గరగా పాపయ్య ఇల్లు ఉంది? తప్పు ఒప్పు
2. పాపయ్య పిల్లికి కూడా బిచ్చం పెట్టడు. తప్పు ఒప్పు
3. పాపయ్య ఎప్పుడూ శాంతంగా, ఆనందంగా ఉంటాడు. తప్పు ఒప్పు
4. పిల్లల్ని పాపయ్య ప్రేమతో దగ్గరకు రమ్మన్నాడు. తప్పు ఒప్పు
5. పిసినారి పాపయ్య మాట విని పిల్లలంతా పారిపోయారు. తప్పు ఒప్పు

ఆ. కింది పదాలకు సరియైన వ్యతిరేక పదాన్ని గీతలు గీసి గుర్తించండి.

| | |
|---|---|
| 1. దగ్గర | చిన్న |
| 2. పెద్ద | ఇక్కడ |
| 3. పిసినారితనం | దూరం |
| 4. అక్కడ | పైన |
| 5. కింద | దానం చేయడం |

పిల్లలూ...10/10 వచ్చాక మీ నోట్ బుక్ లో రాసుకోండి.